RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 26 బుధవారం సంపుటి : 28 సంచిక : 153




మంత్రిని కలిసిన గిద్దలూరు ఆర్యవైశ్య నాయకులు

# కాన్వాయ్‌లు, సైరన్‌ల వంటి ఆడంబరాలు వద్దు

## - మంత్రులకు సీఎం చంద్రబాబు సూచనలు



అగ్ని న్యూస్,అమరావతి: అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ తారకమంత్రమని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. ప్రతి మంత్రిత్వశాఖకు సంబంధించి వచ్చే వంద రోజుల్లో చేయాల్సిన పనులపై కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.ఆర్థిక అంశాలతో ముడిపడని హామీలు తక్షణం అమలు చేయాలని దిశానిర్దేశం చేసారు.భారీ విజయాన్ని అందించిన ప్రజలకు కూటమి ప్రభుత్వంపై ఎన్నో అంచనాలు ఉన్నందున వాటికీ తగ్గట్లు ప్రతిఒక్కరు కష్టపడాలని ఆదేశించారు.కాన్వాయ్‌లు,సైరన్‌ల వంటి ఆడంబరాలకు స్వస్తిపలికి ప్రజలతో మమేకం కావాలన్నారు.ఏ పని చేసినా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. శాఖాపరమైన సమీక్షా సమావేశాల సమయం తగ్గించుకోవాలని, వీలైనంత వరకు సాయంత్రం ఆరు గంటల తర్వాత సమావేశాలు వద్దని చంద్రబాబు సూచించారు.మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్ని వెంటనే చేయగలిగినవి, ఆర్థికపరమైన అంశాలతో ముడి పడినవి అని రెండు విభాగాలుగా చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు.


# మాజీ సీఎం జగన్ మితిమీరిన భద్రత ఏర్పాటు చేసుకున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు





అగ్ని న్యూస్, అమరావతి:మాజీ సీఎం జగన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల భద్రత కోసం 986 మంది పోలీసులు రక్షణ కల్పిస్తున్నారు. సీఎం చంద్రబాబుకు పోటీగా జగన్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు. సముద్రం, ఆకాశం, భూమిపై పోరాడేలా శిక్షణ ఇప్పించారు.ఇజ్రాయెల్ ఆయుధాలు తెప్పించారు.జగన్ భద్రత కోసం ప్రాణాలకు తెగించి పోరాడేలా 379 మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.రాష్ట్రపతి, ప్రధాన మంత్రిని మించిన స్థాయి భద్రత ఏర్పాటు చేసుకోవడం ద్వారా సెక్యూరిటీ మాన్యువల్ ను ఉల్లంఘించారని ఆరోపణలు వచ్చాయి. జగన్ తన ప్యాలెస్ కు ఆక్టోపస్ కమాండోల తో భద్రత కల్పించుకున్నారని, బూమ్ బారియర్స్, టైర్ కిల్లర్స్, బొల్లార్డ్స్, రిట్రాక్టబుల్ గేట్లుఏర్పాటు చేసుకున్నారని, తాడేపల్లి ప్యాలెస్ కు 30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్నారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు.

# నేటి నుంచి పవన్ కళ్యాణ్ వారాహి అమ్మవారి దీక్ష



అగ్ని న్యూస్,అమరావతి:
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేటి నుంచి వారాహి అమ్మవారి దీక్ష చేపట్టనున్నారు. 11 రోజుల పాటు సాగే ఈ దీక్షలో భాగంగా పాలు, పండ్లు మాత్రమే తీసుకుంటారు.
గత ఏడాది జూన్‌లో పవన్ వారాహి విజయ యాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.

# ఉచిత విద్యుత్ పై కీలక ప్రకటన



అగ్ని న్యూస్, అమరావతి:
ఉచిత వ్యవసాయ విద్యుత్తు పై ఏపీ మంత్రి గొట్టిపాటి కీలక ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయానికి నిరంతరంగా ఉచిత విద్యుత్ సరఫరా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి అగ్ర ప్రాధాన్యం ఇవ్వాలని డిస్కంలకు సూచించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలు, లూజుగా ఉన్న లైన్లు, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల విషయంలో రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

## మంత్రిని కలిసిన గిద్దలూరు ఆర్యవైశ్య నాయకులు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముఖ్య నాయకులు రాష్ట్ర టీడీపీ నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్ ను కలిసి పుష్పగుచ్చం అందించారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ శివాపురం సురేంద్ర కుమార్, పెండ్యాల కిరణ్ కుమార్, రావూరి జనార్దన్ రావు, దేవకి వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

## వెల్లంపల్లి క్రాస్ రోడ్ వద్ద ప్రమాదం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలం వెల్లంపల్లె గ్రామం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ప్రమాదం చోటుచేసుకుంది.బైక్,కారు ఢీ కొని బైక్ పై వెళ్తున్నా వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో మార్కాపురం వైద్యశాలకు తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మంత్రి పయ్యావుల కేశవ్ కు అభినందనలు తెలిపిన జర్నలిస్టులు




అగ్ని న్యూస్, విజయవాడ: ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐ జే యు, ఏ పి యు డబ్ల్యూ జే జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్, ఏ పి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ,అనంతపురం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, కార్యదర్శి ఆయుఫ్ బాషా తదితరులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.

## పచర్లలో చిరుత హల్చల్



### - దాడిలో మాజీ సర్పంచ్ మెహరున్నిసా మృతి

అగ్ని న్యూస్,గిద్దలూరు: నంద్యాల,గిద్దలూరు ఘాట్ రోడ్డు లోని పచర్లలో మహిళపై చిరుత దాడి చేసిన సంఘటన కలకలం రేపింది.కట్టెల కోసం అడవి లోని వంక వద్దకు వెళ్లిన మాజీ సర్పంచ్ షేక్ మెహరున్నిసా మరణించింది.చిరుత మెహరున్నిసా పై దాడికి చేసి, చంపి, తలను తినేసింది.ఆమె కేకలు విని స్థానికులు వంక వద్దకు వెళ్ళడంతో ఆమె మొండెం కనిపించింది.నాలుగు రోజుల క్రితం చిరుత కూలీ షేక్ బీబీ పై దాడి చేసి గాయపరిచింది. చిరుతను పట్టుకోవడానికి అటవీ అధికారులు 10 కెమెరాలు, 2 బోన్లను ఏర్పాటు చేసి పచర్ల కు బయలుదేరి వెళ్లారు.



## ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఉప్పలపాటి నాగయ్య

అగ్ని న్యూస్,పెద్దారవీడు: ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పెద్దారవీడు మండలం స్థానికవరం గ్రామానికి చెందిన ఉప్పలపాటి నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు,ఆ మండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు నియామక పత్రం అందజేసినట్లు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నాగయ్య తెలిపారు. విజయవాడ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల సమావేశ మందిరంలో జరిగిన ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర సమావేశంలో ఈ నియామకం జరిగినట్లు నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అణగారిన పేద బడుగు బలహీనవర్గాలకు అండదండగా ఉంటానని, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం, సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఏపీ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు తనపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడుతూ పని చేస్తానని నాగయ్య తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల,కార్మిక, రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరంపనిచేస్తూ ఈ బాధ్యతలు ఇచ్చిన బుల్లా రాజారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## వైస్ ఎంపీపీ సుజాత ఇంట్లో చోరీ

### - క్లూస్ టీమ్ తో వేలిముద్రలను సేకరించిన ఎస్ ఐ వేముల సుధాకర్

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని నాగెళ్ళ ముడుపు ఎస్సీ పాలెంలోతాళం వేసి ఉన్న తర్లుపాడు మండలం వైస్ ఎంపీపీ కందుల సుజాత ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు.మండలంలోని నాగేండ్ల ముడుపు గ్రామము ఎస్సీ కాలనీకి చెందిన తర్లుపాడు మండల వైస్ ఎంపీపీ కందుల సుజాత భర్త ఎలీషా సోదరుడుకర్ణాటక రాష్ట్రంలోని బెలగాం ప్రాంతంలో స్థిరపడ్డాడు. ఈ మధ్యకాలంలో ఆయన మృతి చెందడంతో ఇంటికి తాళం వేసి వైస్ ఎంపీపీ,ఆమె భర్త కుటుంబీకులతోకలిసి బెల్గామ్ వెళ్లారు. స్వగ్రామానికి బెల్గామ్ ప్రాంతం దూరంగా ఉండటంతో అక్కడే ఉండి పెద్దకర్మ కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి రావాలని అనుకున్నారు. రోజులు గడిచిన వారు గ్రామానికి రాకపోవడంతో, ఇదే అదునుగా భావించిన దొంగలువైస్ ఎంపీపీ ఇంటిపై కన్నేశారు.ఈ క్రమంలో సోమవారం రాత్రి దొంగతనానికి పాల్పడినట్లు వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు తెలిపారు. వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి స్వగ్రామానికి చేరుకునే క్రమంలో ఆమె పుట్టినిల్లు అయిన బేస్తవారిపేట మండలంలోని సలకలవీడు గ్రామానికి చేరుకున్నారు. మంగళవారం ఉదయం లగేజీతీసుకొని నాగేండ్ల ముడుపు గ్రామానికి చేరుకున్న సుజాత తమ్ముడు అబ్రహం ఇంటి తాళాలు తెరిచి ఉండడం గమనించి, లోపలికి వెళ్లి చూడగా బీరువాలు పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి వైస్ ఎంపీపీ కి విషయాన్ని తెలియజేశారు. వెంటనే సలకలవీడు నుండి గ్రామానికి చేరుకున్న వైస్ ఎంపీపీ కుటుంబ సభ్యులు తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ క్లూస్ టీం తో సహా అక్కడికి చేరుకొనివేలిముద్ర నమూనాలు తీసుకొని, దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. వైస్ఎంపీపీ కుటుంబ సభ్యులను, గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైస్ఎంపీపీ భర్త ఎలీషా వివరాలు తెలిపారు 72,500 నగదు,3 జతల బుట్టల కమ్ములురెండు జతల కమ్ములు, రెండు బ్రాస్లెట్లు, 12 ఉంగరాలు మొత్తం ఎనిమిది తులాల బంగారం దొంగిలించినట్లు వీటి విలువ సుమారు 6,00,000/- రూపాయలు ఉంటుందని ఎస్సై వేముల సుధాకర్ కు తెలిపారు. ఈ మేరకు వైస్ ఎంపీపీ భర్త ఎలీషా ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేముల సుధాకర్ తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కేదారేశ్వర గోశాలకు దాతల ఆర్థిక సహాయము





అగ్ని న్యూస్, తర్లుపాడు: యుఎస్ఏ వాస్తవ్యులు వెచ్చా శ్రీధర్ మైథిలి ఆర్థిక సహకారముతో గోళ్ళ వాసుదేవరావు వరలక్ష్మి దంపతుల సహాయంతో వాసవి క్లబ్స్ వారు దాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగముగా రీజినల్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ ద్వారా కేతగుడిపి కేదారేశ్వర గోశాలకు పశుగ్రాసం నిమిత్తం 25,000 ఆర్థిక సహాయము అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐఐసి ఆఫీసర్ కొణిజేటి సురేష్ బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్,రీజినల్ సెక్రటరీ సూరే కేశవరావు, జోన్ చైర్ పర్సన్ నారాయణం వెంకటేశ్వర్లు, విజన్ క్లబ్ ప్రెసిడెంట్ చినమనగొండ శివ కుమార్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ సూరే శ్రీదేవి, విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, కేదారేశ్వర గోశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయవాది మువ్వల వెంకటేశ్వర్లు దంపతులకు బిజెపి సన్మానం



అగ్ని న్యూస్, మార్కాపురం: 1975 జూన్ 25 న భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన సందర్భంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేసిన జాతీయ వాది మువ్వల వెంకటేశ్వర్లు దంపతులను మార్కాపురం పట్టణంలోని ఆయన స్వగృహం నందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## పాలకులు మారిన బావి పూడ్చి వేత కలేనా...?







అగ్ని న్యూస్, పెద్దారవీడు: స్వతంత్రం వచ్చి 79 సం" గడిచిన నేటికీ కొన్ని గ్రామాలలో పాడైన బావులను పూడ్చి వేయకుండా ప్రజల ప్రాణాలతో అధికారులు, పాలకులు చెలగాటం ఆడుతున్నారు. జరగరాని ఘోరం జరిగే దాకా వారిలో చలనం రాదా ...? ఉపాధి హామీ ద్వారా గ్రామానికి అవసరంలేని పనులు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు, పాలకులు... గ్రామానికి ఉపయోగపడే పని చేయడానికి నిధులు లేవని చేతులెత్తేస్తున్న వైనం చేతులు ఎత్తేస్తున్న సంఘటనలు పెద్దారవీడు మండలం బీ చెర్లోపల్లె గ్రామంలో చోటు చేసుకుంది..వివరాల్లోకెళ్తే బి.చెర్లోపల్లె నుండి బద్వేడు వెళ్లే రహదారి లో పాడైపోయిన బావి చుట్టూ కంప చెట్లు ఎక్కువగా ఉండడం వల్ల బావి ఉన్న విషయం కూడా దగ్గరికి వెళ్లేదాకా తెలియదు. నిత్యం ఈ దారి వెంట వందలాది ద్విచక్ర వాహనాలు, ప్రైవేట్ స్కూల్ బస్సులు, కేంద్రీయ విద్యాలయానికి ఆర్టీసి బస్సు మరియు బద్వేడు, ప్రగలపాడు, వైడిపాడుచెందిన ప్రజలు ,విద్యార్థుల రాకపోకలు బి. చెర్లోపల్లెగ్రామం నుండి సాగుతూ ఉంటాయి. ఏదైనా సంఘటన జరిగిన సందర్భంలో మాత్రమే ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు రోడ్డు పక్కన ఉన్న బావులను పూడ్చివేయాలని హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్న సంఘటనలు మనకు కనబడుతున్నవే తప్ప ,ముందుగా పత్యామ చర్యలు తీసుకునే దాఖలాలు ఎక్కడ కనపడటం లేదు.రాత్రివేళ పొలాలలో కాపలా ఉండే రైతుల పరిస్థితి మరీ అధ్వానం. చీకట్లో త్వర త్వరగా పొలాలలోకి వెళ్లాలనే ఆత్రుతతో అదుపు తప్పి ఏదైనా జరగరాని ఘోరం జరిగితే దానికి అధికారులు మూల్యం చెల్లించక తప్పదు.ప్రమాద భరితంగా మారి రహదారి పక్కనే ఉన్న ఈ భావిని పూడ్చివేయాలని ప్రయాణికులు అధికారులనుకోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఆర్ అండ్ బి, మరియు పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

### నిధులు లేవు... సర్పంచ్ , పంచాయతీ సెక్రెటరీ..

దీనిపై సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ బాలకోటయ్య ను వివరణ కోరగా వాస్తవంగా ఉపయోగకరంగా లేని ఈ బావి ప్రధాన రహదారి వెంట ఉండడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, గత కొన్ని ఏళ్ల నుండి బావిని పూడ్చి వేయాలని గ్రామస్తులు తెలుపుతున్నరు.. కానీ ఆ బావిని పూడ్చాలంటే కనీసం 5 లక్షల నిధులు అవసరమని దీనిపై ఉన్నత అధికారులకు సమాచారం అందించామని వారు నిధులు మంజూరు చేస్తే వెంటనే సమస్య ను పరిష్కరిస్తామని వారు తెలిపారు...

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## యర్రగొండపాలెంలో డిగ్రీ కళాశాల తో పాటు వసతి కల్పన చేసే బాధ్యత టీడీపీ దే

**- టీడీపీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు**





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గ పేద ప్రజలకు డిగ్రీ కాలేజీ ఒక వరం - నాణ్యమైన ఉన్నత విద్యను అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం అని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలను మా ప్రభుత్వంలోనే పూర్తి చేసి సకల సౌకర్యాలను కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు. మంగళవారం డిగ్రీ కళాశాల సిబ్బంది, ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ని కలిసి అసంపూర్తిగా ఉన్న కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన పనులు తప్పా వైసీపీ హయాంలో ఏ ఇతర సౌకర్యాలు వైసీపీ ప్రభుత్వం కల్పించలేదన్నారు. మళ్ళీ టీడీపీ హయాంలోనే ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేసి పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను, అలాగే వసతి అందిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.

## జరుగుమల్లి ఎస్సై ఇసుక దందాపై విచారణకు జిల్లా ఎస్పీ ఆదేశం

**- అవినీతి ఆరోపణలపై డి.ఎస్.పి తప్పుడు నివేదిక పై విచారణ**

**- మండల మెజిస్ట్రేట్ బదులు ఎస్సై అక్రమ ఇసుక వేలం**

**- ఇసుక రవాణా దారులతో కుమ్మక్కైన ఎస్సై**

అగ్ని న్యూస్, ఒంగోలు: జరుగుమల్లి మండల పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన సమయంలో షేక్ రజియా సుల్తానా బేగం అక్రమ ఇసుక దందా నిర్వహించిన విషయమై 2021లో జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు చేసిన ఫిర్యాదులను సక్రమంగా దర్యాప్తు చేయకుండా అప్పటి ఒంగోలు డి.ఎస్.పి బుట్ట దాఖలు చేశారంటూ జర్నలిస్టు ఎన్ నాగార్జున రెడ్డి జిల్లా ఎస్పీనీ స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. అప్పటి ఫిర్యాదులపై జరుగుమల్లి పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించకుండానే రెవిన్యూ పోలీస్ అధికారులు జాయింట్ ఆపరేషన్ జరిపి పెద్ద మొత్తంలో పెనాల్టీలు వేయడమే కాకుండా కేసులు నమోదు చేశామని, ఫిర్యాదుదారుని ఆరోపణలలో వాస్తవం లేదంటూ లేదంటూ ఎస్సై రజియా సుల్తానా బేగం కు అనుకూలంగా వ్యవహరించిన డియస్పీ పోలీస్ ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తూ తప్పుడు నివేదిక ఇచ్చారంటూ ఫిర్యాదులు నాగార్జున రెడ్డి ఆరోపించారు. సదరు నివేదికతో పాటు సరైన ఆధారాలు కూడా చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయడంతో నాగార్జున రెడ్డి సమాచార హక్కు చట్టం ప్రకారం జరుగుమల్లి పోలీస్ స్టేషన్ వారిని, జిల్లా పోలీసు కార్యాలయం వారిని ఫిర్యాదులపై చేపట్టిన చర్యలు తాలూకు సంబంధిత రికార్డుల తాలూకు పూర్తి సమాచారం ఇవ్వాలని ప్రయత్నించినప్పటికీ పోలీసు అధికారులు సహకరించక పోవడంతో రాష్ట్ర సమాచార కమిషన్ వారిని నాగార్జున రెడ్డి ఆశ్రయించారు. సమాచార కమిషన్ ఆదేశాల మేరకు జరుగుమల్లి
పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించిన తర్వాత ఎస్సై రజియా సుల్తానా బేగం చేసిన ప్రస్తుత తాలుకు వాస్తవం భయంకమైనయని, డీఎస్పీ నివేదికకు, ప్రస్తుత జరుగుమల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై నివేదికకు జరుగుమల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వారి నివేదికకు పొంతనలేని విషయాలు బహిర్గతమయ్యాయని ఫిర్యాదులో తెలిపారు.
జరుగుమల్లి మండల పోలీస్ స్టేషన్ నందు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా అధికార విధులు నిర్వహించిన సమయంలో రజియా సుల్తానా బేగం అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన ట్రాక్టర్లు లారీలు,ఎడ్ల పనులు సంబంధించి, పట్టుబడిన అక్రమ ఇసుకను మండల మెజిస్ట్రేట్ వారికి హ్యాండవర్ చేయకుండా, సంబంధిత అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించిన రజియా సుల్తానా బేగం పట్టుబడిన యావత్తు వాహనాలలోని అక్రమ ఇసుకను తన సొంత మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని తప్పుడు రికార్డ్స్ సృష్టించి సదరు ఇసుకను ఎప్పటికప్పుడు అమ్మకాలు జరిపి అక్రమాలకు పాల్పడిన విషయమై ఎస్సై రజియా సుల్తానా బేగం, ఆమెకు సహకరించిన పోలీసు ఉన్నతాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీసు వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని నాగార్జున రెడ్డి, ఎస్పీని కోరారు. ఫిర్యాదులు పరిశీలించిన జిల్లా ఎస్పీ సమగ్ర దర్యాప్తు సరిపోయి నివేదిక సమర్పించాలని అడిషనల్ ఎస్పీ (క్రైమ్) వారిని ఆదేశించారని నాగార్జున రెడ్డి తెలిపారు.

## స్పీకర్ ఎన్నికలో "ఇండియా" కూటమికి మద్దతు పలికిన జగన్

అగ్ని న్యూస్, అమరావతి: లోకసభ స్పీకర్ ఎన్నికలో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఇండియా కూటమికి సపోర్ట్ ఇస్తున్నట్లు వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు.తమ నలుగురి ఎంపీలని కాంగ్రెస్ పెట్టిన స్పీకర్, డిప్యూటీ స్పీకర్ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఆదేశించినట్లు వైసీపీ అధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు. బెంగుళూరులో జరిగిన డీకే శివకుమార్ భేటీలో సానుకూల పరిణామాల నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీకి లోకసభలో భేషరతుగా మద్దతు తెలపాలనినిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)